


19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 09 నవంబర్ 2025


# మృత్యు శకటాలు..!

**టిప్పర్ల అతివేగం ఓవర్‌లోడ్ అధికారుల నిర్లక్ష్యమే రోడ్లపై రక్తపాతం**

**రహదారులపై దూసుకుపోతున్న మృత్యు శకటాలు.**



**కంది మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా రహదారులపై భారీ టిప్పర్లు రోజురోజుకూ ప్రాణాంతక భయాన్ని నింపుతున్నాయి. కంది మండలం బ్యాతోలు క్వారీ నుంచి బయలుదేరిన ఓ టిప్పర్ బస్సును ఢీకొని ఇటీవల జరిగిన దుర్ఘటన స్థానిక ప్రజల మనసుల్లో మిగిలిపోయిన రక్తచరిత్రలా మారింది. ఆ క్షణంలో ఆహాకారాలు, ఆర్తనాదాలు, ప్రాణాలు పోయిన అమాయకుల బాధుఇప్పటికీ ఆ రోడ్డు మీద బయం కనిపిస్తుంది.

**లాభాల మత్తులో సంబంధిత శాఖ అధికారులు ప్రజల ప్రాణాలు పణంగా**

క్వారీల యజమానులతో కుమ్మక్కైన మైనింగ్ అధికారులు "ముడుపుల మత్తులో" తేలిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

30 టన్నుల సామర్థ్యం ఉన్న టిప్పర్లు రెట్టింపు



మిగతా 2 లో..

## మునిదేవునిపల్లి మరో ....

# 'మోకిలా' అవుతుందా?

**రియల్ ఎస్టేట్ జోరుతో గ్రామ రూపురేఖలు మారిపోతున్న మునిదేవునిపల్లి**

**ఇండస్ట్రియల్ పార్క్, వెంచర్లు, రిసార్ట్స్‌తో అభివృద్ధి దిశగా అడుగులు**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామం ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాల కేంద్రముగా మారింది. గ్రామ రెవెన్యూ శివారులో సుమారు 200 ఎకరాల వరకు ప్రైవేట్ వెంచర్లు వేగంగా ఏర్పాటవుతున్నాయి. ముఖ్యంగా 92 సర్వే నంబర్ పరిధిలో సుమారు 293 ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ భూమి, ఎత్తైన గుట్టలు, పచ్చని వాతావరణం, సుందర దృశ్యాలతో ఆకర్షణీయంగా మారింది.ఆ ప్రాంత చుట్టుపక్కల ఇప్పటికే 500 ఎకరాలకు పైగా ప్రైవేట్ వెంచర్లు రూపుదిద్దుకున్నాయి. నార్సింగ్ శంకర్‌పల్లి మీదుగా మోమిన్ పేట రోడ్‌కు సమీపంలో ఉండటంతో రవాణా సౌకర్యాలు కూడా సులభంగా లభిస్తున్నాయి. టెలంగాణా స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (TSIIC) ద్వారా ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ స్థాపనకు ప్రణాళికలు ఉన్నట్లు సమాచారం. ఆ ప్రకారం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు ఉండటంతో, పెట్టుబడిదారులు ఇప్పటికే భూముల కొనుగోలు మీద దృష్టి సారిస్తున్నారు.ప్రస్తుతం ఒక ఎకరానికి 4 కోట్ల నుండి 6 కోట్ల వరకు ధర పలుకుతోంది. ఈ ప్రాంతం రంగారెడ్డి జిల్లా సరిహద్దుకు ఆనుకొని ఉండడం, శంకర్‌పల్లి రైల్వే స్టేషన్, రోడ్డు రవాణా, రిసార్ట్స్ వంటి సౌకర్యాలు పెరగడంతో మునిదేవునిపల్లి వేగంగా అభివృద్ధి దిశగా



మిగతా 2 లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# జన్మదిన శుభాకాంక్షలు

**ముఖ్యమంత్రి ని స్వయంగా కలసి ఘన సన్మానం**

**కొండాపూర్ మేజర్ న్యూస్**



2 లో..

# క్లినికల్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా యేదిరే రమేష్

**అందోల్ మేజర్ న్యూస్:**



క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ లో జోగిపేట మెడికల్ వ్యాపారికి స్థానం లభించింది. పట్టణానికి చెందిన యేదిరే రమేష్ ను కౌన్సిల్ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2 లో..

## రాబోయే మూడేళ్లు కాంగ్రెస్

# గవర్నమెంట్ ఉంటుంది

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

**ఇంకా మూడేళ్లు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉంటారు**

**నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యే గా గెలిపియ్యండి**

**జూబ్లీహిల్స్ ఓటర్లకు జగ్గారెడ్డి విజ్ఞప్తి**



2 లో..

# మృత్యు శకటాలు...!



(మొదటి పేజీ తరువాయి..)

లోడుతో రోడ్లను ధ్వంసం చేస్తూ, వాహన నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు దారితీస్తున్నాయి.

ఆర్‌టీఏ అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ప్రమాదం జరిగాకే "మేలుకొలుపు" వస్తోంది.

చే వెళ్ల పరిధిలో జరిగిన బస్సు ప్రమాదం తర్వాత హడావుడిగా ఆర్టీఏ అధికారులు 14 టిప్పర్లను సీజ్ చేశారు.

కానీ ప్రజల ప్రశ్న ఒకటే "ప్రాణాలు పోయాకే చర్యలేమిటి?"

**ఒకే రోడ్డు ఎన్నో దుర్ఘటనలు**

సంగారెడ్డి జిల్లాలోని లకుడారం, కాజిపల్లి , బ్యాతోల్, మెదక్ జిల్లాలోని రాంపూర్, వెల్దుర్తి, తూప్రాన్ మండలాల రహదారులపై టిప్పర్ల దౌర్జన్యం రొజూ పునరావృతమవుతోంది. భిక్షపతి జూ సమీపంలో టిప్పర్ ఢీకొనడంతో గిరి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నాపరిష్కారం మాత్రం దూరంగానే ఉంది.

**దుమ్ము ధూళి ప్రజల బాధల పొగమంచు**

రోజుకు వందల టిప్పర్లు సంగారెడ్డి జిల్లాలోని 120కి పైగా క్వారీల నుంచి కంకర, డస్ట్ తరలిస్తున్నాయి. దుమ్ము, ధూళి, రహదారి నాశనం, వాతావరణ కాలుష్యం ఇవన్నీ ప్రజల నిత్యజీవితంలో భాగమయ్యాయి. లైట్లు లేకుండా, కవర్లు కప్పకుండా, అధిక వేగంతో నడిచే ఈ వాహనాలు రాత్రి వేళల్లో మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. "ఒక్క టిప్పర్ దూసుకెళ్తే భూమి కంపిస్తున్నట్టుంది పిల్లలను రోడ్డు దాటించడమే భయం అయిపోయింది,"

**లకడారం గ్రామస్తురాలు సావిత్రి ఆవేదన.**

అజాగ్రత్తం అతివేగం = మృత్యుకర మిశ్రమం

చే వెళ్ల సమీపంలో జరిగిన బస్సు ప్రమాదం అధిక లోడ్, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్ ఫలితమే. తగిన నియంత్రణ లేకపోవడంతో టిప్పర్ రోడ్డు దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. ఒక్క క్షణంలో కుటుంబాలు చీలిపోయాయి, జీవనాలు నశించాయి.

**నిపుణుల సూచనలు "టెక్ పర్యవేక్షణ తప్పనిసరి"**

ట్రాఫిక్ నిపుణుల సూచనలు ఇలా ఉన్నాయి:

1 ప్రతి టిప్పర్‌పై GPS పర్యవేక్షణ తప్పనిసరి చేయాలి. 2 స్పీడ్ లాక్‌లు (గవర్నర్లు) అమలు చేయాలి. 3 క్వారీలపై రోజువారీ తనిఖీలు తప్పనిసరిగా జరపాలి. 4 డ్రైవర్ లైసెన్స్, లోడ్ రికార్డు, సేఫ్టీ కవర్ ధృవీకరణ నిరంతరం పరిశీలించాలి. 5 రాత్రి సమయంలో హెచ్చరిక లైట్లు, రిఫ్లెక్టర్లు, కవర్లు లేకుండా వాహనాలు రాకుండా చేయాలి. ప్రజల ప్రశ్న "అధికారులు ప్రమాదం తర్వాతే ఎందుకు మేల్కొంటారు?""ప్రాణాలు పోయిన తర్వాతే సీజ్‌లు, తనిఖీలు ఎందుకు?""నియమాలు పేపర్‌పైనే ఎందుకు మిగిలిపోతున్నాయి?"ప్రజల ప్రాణాలు రోడ్లపై తుడుచుకుపోతున్నాయి ు కానీ బాధ్యత మాత్రం ఎవరిది? ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత చర్యలు తీసుకోవడం కాదు ు ముందుగానే మేలుకోవాలి అధికారులు. రోడ్లపై దూసుకుపోతున్న టిప్పర్లు ఇప్పుడు కేవలం వాహనాలు కాదు..."మృత్యు శకటాలు"గా మారిపోయాయి. వాటిని ఆపడం %-% ప్రభుత్వం, ఆర్‌టీఏ, మైనింగ్ అధికారుల బాధ్యత. ప్రాణాలను కాపాడే పాలననే ప్రజలు కోరుతున్నారు...

# మునిదేవునిపల్లి మరో .... 'మోకిలా' అవుతుందా?




(మొదటి పేజీ తరువాయి..)

అడుగులు వేస్తోంది. స్థానికులు చెబుతున్నట్టు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, పారిశ్రామిక అవకాశాలు, భౌగోళికంగా ఉన్న అనుకూలతలు కలిపి మునిదేవునిపల్లిని మరో 'మోకిలా'గా మార్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. 92 సర్వే నంబర్‌లో 293 సుమారు ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ భూమి ప్రైవేట్ వెంచర్లు ఇప్పటికే 500 ఎకరాల్లో రూపుదిద్దుకున్నాయి TGIIC ద్వారా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు ఎకరానికి 4, 6 కోట్ల వరకు ధరలు పచ్చని గుట్టలు, రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ బూమ్ శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ సమీపం రవాణా సౌకర్యం ప్రత్యేక ఆకర్షణ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని,నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి మరింత శక్తి, ఆరోగ్యం ప్రసాదించాలనితెలంగాణ ప్రజలకు సేవ చేసే భాగ్యం మరింతగా కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను," అని తెలిపారు.

## క్లినికల్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా యేదిరే రమేష్

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్, డయాగ్నస్టిక్ సెంటర్ పై నియంత్రణ కోసం ప్రభుత్వం నూతన 'క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసింది. గత కౌన్సిల్ పదవీకాలం ఈ ఏడాది జూన్లో ముగియడంతో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు 2010 ప్రకారం ఈ కౌన్సిల్ ను పునర్ వ్యవస్థీకరిస్తూ వైద్యారోగ్య శాఖ తాజాగా జీవో నెం. 173 జారీ చేసింది. ఈ కౌన్సిల్ సభ్యులు మూడేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. కౌన్సిల్ కు హెల్త్ సెక్రటరీ ఎక్స్ అఫీషియో చైర్ పర్సన్ లుగా వ్యవహరిస్తుండగా, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ), పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ (డీహెచ్) మెంబర్ సెక్రటరీలుగా ఉంటారు. వైస్ చైర్మన్ గా డాక్టర్ గుండ గాని శ్రీనివాస్ ను అధికారులు నియమించారు. సభ్యులుగా నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్, రాష్ట్ర మెడికల్, డెంటల్, నర్సింగ్, ఫార్మసీ కౌన్సిల్ ప్రతినిధులు, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ దయాళ్ సింగ్ అడ్వకేట్ కె.గౌరీశంకర్ రావు, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కు చెందిన ముక్తాబా హసన్ అస్కారీతో సహా పలువురికి చోటు కల్పించారు. రాష్ట్రంలోని క్లినికల్ సంస్థల రిజిస్ట్రేషన్, వాటి పనితీరును పర్యవేక్షించడం, నిబంధనలు సరిగ్గా అమలయ్యేలా చూడటం వంటి బాధ్యత లను ఈ కౌన్సిల్ నిర్వర్తిస్తుంది. ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాబోయే మూడేళ్లు కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి..)

. ఈ బస్తి లో పుట్టి, ఈ బస్తి లో పెరిగిన వ్యక్తి నవీన్ యాదవ్ ఉరికే గుర్రం లాంటి నవీన్ యాదవ్ ను గెలిపించుకుని మీ పనులు చేయించుకోండిమీరు నవీన్ యాదవ్ ను గెలిపిస్తే ఇంటోడు అవుతాడు, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే పాలోడవుతాడు నవీన్ యాదవ్ గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి పనులు చేయించుకొస్తడు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గెలిస్తే ధర్నాలు, రాస్తారోఖోలకు పరిమితమవుతాడు ఈ విషయాన్ని జూబ్లీహిల్స్ నియోజవర్గ ఓటర్లు ఆలోచన చేయండి కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ను తన రాజకీయ ఉనికి కోసం వాడుకుంటున్నాడు కేసీఆర్ వారసత్వాన్ని తీసుకునేందుకు కేటీఆర్ ఈ ఉప ఎన్నికలను వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం చేస్తున్నాడు కేటీఆర్ మాటలను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మొద్దు. ఖకాంగ్రెస్ పార్టీ పై సోషల్ మీడియా లో వచ్చే దుష్ప్రచారాలను జూబ్లీహిల్స్ ఓటర్లు నమ్మొద్దు అని జగ్గారెడ్డి అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ మృతి పట్ల మాదిరి పృథ్వీరాజు సంతాపం వ్యక్తం

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

గిరి ప్రసాద్ జర్నలిజం రంగంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి, సామాజిక బాధ్యతతో వార్తా రంగానికి సేవలు అందించారు. ఆయన ఆకస్మిక మరణం జర్నలిస్టు వర్గానికి తీరని లోటు. ఇటీవలే ఆయన తల్లి మృతి



చెందగా, కేవలం పక్షం రోజుల వ్యవధిలో గిరి ప్రసాద్ మరణం జర్నలిస్టు వర్గాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసిందని మాదిరి పృథ్వీరాజు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి పొందాలని మాదిరి పృథ్వీరాజు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రోటరీ క్లబ్ సదాశివపేట మొయినాబాద్ లేక్ డిస్టిక్ వారి దాతృత్వం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలో సేవా దృక్పథంతో , తక్కువ ఫీజ్ తో భారతీయ సంస్కృతి ఆధారంగా విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రోటరీ క్లబ్ సదాశివపేట, మొహీనాబాద్ డిస్టిక్ రోటరీ క్లబ్ సభ్యులు మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థులు, పాఠశాల కమిటీ. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభుగుప్త మాట్లాడుతూ ఈ నూతన అంతస్తును రోటరీ క్లబ్ తరపున దాదాపు 50 లక్షల రూపాయలతో వ్యయం తో నిర్మించి పాఠశాలకు అందిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా రోటరీ క్లబ్ తరపున సదాశివపేటలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేశామని ఇకముందు కూడా సదాశివపేట పట్టణ ప్రజల కోసం ఏటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అభివృద్ధి కోసం మరియు నిర్మాణంలో తమ వంతుగా పాఠశాల పూర్వ విద్యార్థులుగా అందించడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాఠశాల పూర్వ విద్యార్థి పిల్లోడి విశ్వనాథం తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో రోటరీ క్లబ్ సదాశివపేట అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్తా, కార్యదర్శి బుస అశోక్ , కోశాధికారి ముద్ర వేణు, సహాయ కార్యదర్శి మఠం రాచన్న స్వామి, సర్వీస్ డైరెక్టర్స్ దిడ్డికే వినోద్, డాక్టర్ మామిడి చంద్రశేఖర్ , డాక్టర్ రామకృష్ణ రెడ్డి , చంద్రికి రవీందర్ , శరత్ చంద్ర , , పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథ%శీ%, మాజీ కౌన్సిలర్ కంది ఇంద్రమోహన్ గౌడ్, వాసర చెట్ల పరమేశ్వర్ , కటకం కిరణ్, సంగమేశ్వర్, పాఠశాల కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్ , ఉల్లిగడ్డల నాగు, గందిగే రాజు, ప్రధాన ఆచాజి సంగమేష్, పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు నూతన సంస్కరణల వల్ల

# నష్టపోతున్న పత్తి రైతులు

## సింగూర్ చౌరస్తాలో 161 జాతీయ రహదారిపై రైతుల భారీ ధర్నా.....



**ఉమ్మడి పుల్కల్ మేజర్ న్యూస్**

చౌటకూర్ మండలం తార్దాన్ పల్లి చౌరస్తా వద్ద 161 నేషనల్ జాతీయ రహదారిపై పుల్కల్, వట్టిపల్లి ,అందోల్ మండలాల రైతులు భారీ ధర్నా నిర్వహించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి విక్రయించడంలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన దుస్థితి వచ్చిందని ఆరుకాలం పండించిన పంటను అమ్మడంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని సీసీఐ వాళ్ళు వారి ఇష్టం వచ్చిన రేటు చెప్తున్నారని తేమశాతం ఎక్కువ ఉన్నదని రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని ఎకరాకు 12 క్వింటల పత్తిని సిసిఐ రైతుల వద్ద కొనుగోలు చేస్తుండగా కొత్త విధానంలో కేవలం ఏడు క్వింటాల పత్తి మాత్రమే కొనుగోలు చేయడం తేమశాతం16% నుండి 15% తగ్గించడం పత్తి విక్రయాలకు స్లాట్ బుకింగ్ లాంటి నూతన విధానాలు తీసుకురావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు రైతులు ఎక్కువమంది చదువుకొని వారు ఉండటం వల్ల స్లాట్ బుకింగ్ విధానంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు కొనుగోలు విషయంలో పాత విధానం మాదిరి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు వర్షాలు ఎక్కువ పడడం వల్ల పత్తిలో తేమ శాతం ఎక్కువ ఉంటుందని దీని సిసిఐ వాళ్ళు తీసుకోవడం లేదు అని రైతులు వాపోతున్నారు కొత్తగా ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ అనే నూతన విధానం ద్వారా మాకు రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయి కావున ఈ పద్ధతిని తక్షణమే నిలిపివేయాలి స్థానికంగా ఉన్న జిన్నింగ్ మిల్లుల నందు మా పంటను అమ్ముకునే విధంగా మాకు రవాణా ఖర్చుల భారం తగ్గే విధంగా ఉన్న మిల్లు నందు మా పంటలు అమ్ముకోవడం అవకాశం కల్పించాలి లేనియెడల ఇదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్టం పరిచే సంస్కరణలతో కొనుగోలు చేస్తే భారీ ఎత్తున ధర్నాలు చేస్తామని రైతులు అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు డీఎస్పీ సత్యయ్య గౌడ్ జోగిపేట సిఐ అనిల్ కుమార్ పుల్కల్ ఎస్సై విశ్వజన్ లు ధర్నాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



## భవాని శంకర ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కేబీఆర్ కాలనీలో గల భవాని శంకర ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల్లో మూడవరోజు శనివారం ఉత్సవ మూర్తులకు స్నాపనం ఏకాదశ రుద్రాభిషేకాలను ఆలయ అర్చకుడు నాగార్జున ఆచార్యులు వేద మంత్రాల మధ్యన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భవానీ శంకరులను దర్శించుకున్నారు. ఉత్సవాలతో బొల్లారంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, కోలన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, కొత్వాల్ రాజిరెడ్డి, స్థానికులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## భక్తి బాటలో గొప్ప సేవ... దేవాలయానికి భారీ విరాళం...

### అయ్యప్ప ఆలయ అభివృద్ధికి పది లక్షల సహాయం... మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో, ఒక కోటి 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ పనులకు, 10 లక్షల రూపాయలు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ఈ పుణ్య కార్యక్రమములో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది అని అన్నారు..దేవాలయం నిర్మాణం పూర్తయి మరింతమంది భక్తులకు సేవ చేయాలి. భక్తి సేవ భావంతోనే ఈ విరాళం అందజేశాను. ఆలయం ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలి, దేవాలయ నిర్వాహణ అభివృద్ధి కార్యక్రమాలకు మా కుటుంబం ఎల్లప్పుడూ తోడు ఉంటుంది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవాడలో పొంచి ఉన్న ప్రమాదం

**ల**:బొల్లారం పారిశ్రామిక వాడలో పొంచి ఉన్న ప్రమాదంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక వాడకు వెళ్లే దారిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పరిశ్రమ గోడ పూర్తిగా శిథిలమై పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఒరిగింది. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని



ఆ దారి గుండా ప్రయాణించే బాటసారులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు ప్రమాదం జరగక ముందే అప్రమత్తమై సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# మీడియా స్వేచ్ఛపై కత్తులు... జర్నలిస్ట్ పై దాడి

**వాస్తవాలు బయటపెట్టగా తీవ్ర దాడి...**
**వార్త వ్రాసినందుకే.... వార్ జర్నలిస్టుకు గాయాలు..**
**నిజం రాయగా నిందలు... ప్రశ్ని వేస్తే దాడులు...**





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోని సర్వేనెంబర్ 630 లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నవి,
స్థానికుల సమాచారం మేరకు తాసిల్దార్ వెంకటేష్ అక్రమ నిర్మాణాలను ఆపాలని ఆదేశించారు. జవహర్ నగర్ కాలనీ కి వెళ్లి అక్రమ నిర్మాణాలు చేయొద్దు అంటూ తాసిల్దార్ హెచ్చరించారు. వెంటనే అక్కడ ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు ,తాసిల్దార్ చుట్టుముట్టి మీరు ఇక్కడి కేని వెళ్లండి అంటు అతన్ని భయభ్రాంతులకు గురి చేశారు. వార్త సేకరిస్తున్న జర్నలిస్ట్ పై కూడా దుండగులు ఇష్టానుసారంగా మాట్లాడి నీ అంతు చూస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. ఇదే అదునుగా చూసుకున్న గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి రెండున్నర ప్రాంతంలో స్కార్పియోలో వెళ్లి జర్నలిస్టు పై దాడి చేసి, ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. తీవ్రంగా గాయాల పాలన జర్నలిస్టును స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు.
గుర్తుతెలియని దుండగులు ఇంటిపై దాడి చేయడంతో జర్నలిస్టు కుటుంబ సభ్యులు షాక్కు గురయ్యారు.నిందితులకు కఠిన శిక్ష వేయాలంటూ కుటుంబ సభ్యుల ఆందోళన.పటాన్చెరు నియోజకవర్గ జర్నలిస్టు సంఘాలు అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సీఐ నరేష్ కు ఫిర్యాదు చేశారు. మీడియాపై దాడిని ఖండిస్తూ దుండగులను కఠినంగా శిక్షించాలంటూ వారు తెలిపారు. అమీన్పూర్ పోలీసులు సిసి ఫుటేజ్ లను పరిశీలించి దుండగులను తొందర్లోనే పట్టుకుంటామని తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

# వర్ధన్నపేట ఎమ్మెల్యేతో కలిసి మాజీ కౌన్సిలర్ విస్తృత ప్రచారం



**జిన్నారం మేజర్ న్యూస్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజును రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి వినాయక ఆలయంలో మాజీ ఎంపీ పూజలు



**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులో గల శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో శనివారం నాడు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకట చతుర్తి సందర్భంగా ఆయనకు ఆలయ పూజారులు పూర్ణిమతో స్వాగతం పలికారు.అయన వెనుక బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్ ఉన్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కలం నిలిచిపోయింది...

## అనుభవజ్ఞ జర్నలిస్ట్ అకస్మిక మరణం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్ట్ హెచ్ఎంటీవీ రిపోర్టర్ గిరిప్రసాద్ (48) గుండెపోటుతో ఈరోజు తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.ఏపీ ఆంధ్రప్రదేశ్ కర్నూలుకు చెందిన అతను గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో పాత్రికేయ రంగానికి అపూర్వ సేవలందించిన విలక్షణ వ్యక్తి. ఇటీవలే ఆయన తల్లి మరణించగా ఆ మరణానికి పక్షం రోజులు కూడా గడవకముందు గిరి ప్రసాద్ కన్ను మూయడం, మీడియా వర్గాలను దుఃఖంలో ముంచింది..కుటుంబ సభ్యులతో పాటు పాత్రికేయులు రాజకీయ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలకు ప్రముఖులు పాత్రికేయ రంగం పెద్ద ఎత్తున హాజరు కాలన్నారు..

# రైతులతో డిల్లీ ముట్టడిస్తాం



**ముంబయి జాతీయ రహదారిపై ధర్నా**

**మునిపల్లి మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన పలు నిబంధనలను కాపాస్ కిసాన్ యాప్ తొలగించాకాపోతే రైతులతో ఢిల్లీని ముట్టడిస్తాం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ అన్నారు..శనివారం మండలంలోని కంకోల్ గ్రామ శివారులో గల టోల్ ప్లాజా వద్ద రైతులకు మద్దతుగా నిర్వహించిన మహా ధర్నాలో టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలో కలిసికట్టుగా ధర్నాలో పాల్గొని రైతుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల కఠినంగా ప్రవర్తిస్తుందని అన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టేందుకు తీసుకువచ్చిన పలు నిబంధనలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం ధర్నాలో పాల్గొని రైతులకు మద్దతూ తెలిపారు. ఈ కార్యక్రమంల్లో కాంగ్రెస్ మండల సతీష్,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శశికుమార్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ, ముఖ్యమంత్రి గారి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కోసం ప్రార్థించారు.కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ మాజీ సర్పంచ్, నర్సింలు మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు యూత్ అధ్యక్షులు అశోక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. ఆయన నేతృత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షిస్తున్నాం," అని తెలిపారు.



# రైతులను నట్టేట ముంచుతున్న దళారులు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు అన్నమో రామచంద్ర అంటూ రైతాంగం అలమటిస్తుంటే మరోవైపు రైతుల పరిస్థితులను ఆసరాగా చేసుకుని కొంతమంది దళారులు రైతులను నట్టేట ముంచుతున్నారు. మద్దూర్ ఉమ్మడి మండలంలోని పలు గ్రామాలలో కరీంనగర్కు చెందిన ఓ దళారుల ముఠా సంచరిస్తూ రైతుల వద్ద నుంచి పత్తిని కొంటామని తిరుగుతున్నారు. శనివారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో సుమారు 8 మంది రైతుల నుంచి 50 నుండి 60 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఒక క్వింటాలు పత్తికి 7500 నిర్ణయించి రైతుల వద్ద నుంచి తమ వెంట తెచ్చుకున్న కాంటాల ద్వారా కొనుగోలు చేశారు. కొనుగోళ్ల సమయంలో తూకంలో తేడా వస్తున్నట్లు గుర్తించిన కొంతమంది గ్రామ రైతులు ముందే తమ పత్తిని తూకం వేసి దళారుల వద్ద మరోసారి తూకం వేశారు. దీంతో క్వింటాలకు 45 కిలోల వ్యత్యాసాన్ని గుర్తించి దళారులను నిలదీశారు. దళారులు పొంతన లేని సమాధానం చెప్పడంతో కొంతమంది దళారులను రైతులు నిర్బంధించి వారిని స్థానిక పోలీసులకు అప్పగించారు. కరీంనగర్ కు చెందిన దళారుల ముఠా స్థానికంగా కొంతమందిని మధ్యవర్తులుగా పెట్టుకొని ఈ దందాను నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ తూనికలు, కొలతల అధికారులతో పాటు, మార్కెటింగ్ అధికారులు తమకేం పట్టనట్టుగా చోద్యం చూస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే గ్రామాలలో పత్తి, ఇతర ధాన్యాన్ని కొనుగోళ్లు నిర్వహిస్తున్న దళారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# విజయవంతంగా హెూమియో వైద్య శిబిరం



**కొండపాక మేజర్ న్యూస్....**

హైదరాబాదులోని ధర్మ కిరణ్ ప్రభుత్వ హెూమియో ఆస్పత్రి ప్రభుత్వ ఆయుష్ విభాగం సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో నిర్వహించారు జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మండల పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ధర్మ కిరణ్ ప్రభుత్వ హెూమియో ఆసుపత్రి సూపరిన్టెంట్ డాక్టర్ సోమ్యా తెలిపారు ఉదయం 10 గంటలకు వైద్యశిబిరాన్ని ప్రారంభించి గ్రామంలోని వివిధ రోగులను పరీక్షించి వారికి మందులు అందజేశారు ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామానికి చెందిన 129 మంది పురుషులు 153 మంది స్త్రీలు 32 మంది పిల్లలు మొత్తం 314 లను పరీక్షించి చికిత్స నిర్వహించారు వారికి 182 రోగులకు హిమోగ్లోబిన్ బ్రెడ్ గ్రూపింగ్ షుగర్ పరీక్షలు నిర్వహించారు క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ కే అనిల్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి వారికి మందులు అందజేశారు గ్రామానికి చెందిన రోగులు చికిత్స చేయించుకుని సంతోషం వ్యక్తం చేశారు వైద్యులు డాక్టర్ కవిత డాక్టర్ శ్రీ ప్రియ హెూమియో వైద్యశాల డాక్టర్లు జూనియర్ డాక్టర్లు పాల్గొని అందించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రపాణి గ్రామ పెద్దలు నర్సింగ్ సిబ్బంది యాదగిరి వెంకటేష్ హ మీద మాజీ ఎంపీటీసీ బాలాజీ బిజెపి నాయకులు రామస్వామి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పేదల బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి రేవంత్ రెడ్డి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చి వారి బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు, సీనియర్ నాయకులు, బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి, టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం లు అన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలలో బాగంగా సిద్దిపేట రూరల్ పోలిస్టేషన్ సర్కిల్ లో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి జడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎంతో కఠోర దీక్ష, పట్టుదలతో ఎదిగారని అన్నారు. పేదల కోసం ఆయన సన్నబియ్యం, ఉచిత కరెంట్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలను ప్రవేశ పెట్టాడని అన్నారు. సిద్దిపేట లో త్వరలోనే కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ జనరల్ సెక్రటరీ సురేష్, రాష్ట్ర నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి చంద్రశేఖర్, నాయిని నర్సింహారెడ్డి, మంద వనజ, రాజేశం, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో గల కంటి దావకానలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్యుడు డాక్టర్ భాస్కర్ రెడ్డి సూచించారు. శనివారం కంటి దవాఖానాలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమ, గురువారాలలో కంటి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ప్రభుత్వ అందించే ఉచిత కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో త్వరలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు.

# తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట,**



ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్ తన జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ఆశీర్వదించారు, జర్నలిస్టుగా ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి, టిపిసిపి చైర్మన్ కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, కాంగ్రెస్ మండల పార్టీ నియోజకవర్గం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల మండలకేంద్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి జన్మదినం సంధర్భంగా చేర్యాల పట్టణంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ జక్కుల తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడ్క లింగం అల్లం శ్రీనివాస్, ఆరుట్ల వినీత్ గూడ రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ వెలుగల మల్లేశం రాగుల శ్రీనివాస్ రెడ్డి తాటికొండ సదానందం, పోతుగంటి ప్రసాద్ ,అంబాల రాము గౌడ్, చింతల మల్లేశం,ఖాత శ్రీనివాస్, బోదాసు నాగేంద్రబాబు, రఘువీర్, శేవెల్ల రాజయ్య అందే నాని, మిట్టపల్లి నర్సిరెడ్డి, మల్లిగారి నర్సింలు, ఎండీ నాజర్, బుట్టి బిక్షపతి, కలిమ్ పాషా గదరాజు సురేందర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## 299500/-రూపాయల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ...

## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:...**
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అనంతరం మండలంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 299500/- రూపాయలు పంపిణీ చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామాల వారిగా లబ్ధిదారుల వివరాలు వేల్పుల నాగవ్వ తాళ్లపల్లి 25000/- బండారి స్వామి గౌడ్ పోతారెడ్డి పేట 46000/-పంజ లక్ష్మి బేగంపేట్ 13000/- ఎర్రబాగిని ఎల్లం చౌదర్పల్లి 22500/- శేరి బిక్షపతి రుద్రారం 30500/- బెంజిరం విజయ భూంపల్లి 15000/-తొంట యాదగిరి మోతే 60000/- బైండ్ల మధు మోతే 60000/- గుంటి నర్సింలు మోతే 17000/- మడ్డి కుమార్ మోతే 10500/-అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ మాజీ ఎంపిటిసిలు పాతూరి శ్రీనివాస్ గౌడ్ మండల నర్సింలు కూడా వెళ్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్ పుద్దోజి ప్రభాకర్ చారి ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎర్రోళ్ల స్వప్న బాలు బండారి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మండల ఫిషర్మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ దుబ్బాక సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిపల్లి నరసింహారెడ్డి పోతారం రాజు భీం రావ్ ఉత్తం నరేష్ జీడిపల్లి రమేష్ బోయిని పరశురాములు మారి దుబ్బరాజు కుమార్ సత్య గౌడ్ రాజు ఎదురు బాలరాజు పంజా మహేందర్ పంజా నరేష్ మిద్దె ఎల్లా గౌడ్ జనగామ పరుశరాములు తిప్పనిపోయిన స్వామి తిప్పనిపోయిన విజయ కొండ్ర కనకయ్య పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల పాలిట వరం సీఎం సహాయక నిధి...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



.సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన రాచకొండ తేజస్వినికి 24500,రాచకొండ మనమ్మ 24000 మరియు మర్పడ గ్రామానికి చెందిన ఎండి ముస్తఫా 16000రూ.సీఎం సహాయ నిధి చెక్కులు శనివారం బాధిత కుటుంబాలకు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి సహాయక సహకారాలతో సీఎం సహాయక నిధి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవీ నర్సింలు,డాక్టర నర్సింలు,కంకణాల నర్సింలు ఉన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బూరుగుపల్లి పెంటవ్వ లింగయ్య,ల ప్రథమ పుత్రిక భాగ్యలక్ష్మి, వివాహానికి శనివారం కంటారెడ్డి తిరుపతి రెడ్డి, సహకారంతో ఆయన సన్నిహితుల ద్వారా వధువు కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్మెటినాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు,లచ్చపేట రాములు గౌడ్,పంపరినగేష్,తాడేం మహేష్,బూరుగుపల్లి రాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ ఇంటింటా ప్రచారం

**చేర్యాల మేజర్ న్యూస్ .....**
చేర్యాల : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి అన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్, సీపీఐ నాయకులు యూసుఫ్ గూడ ఏరియాలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుని అప్పులపాలు చేశారని విమర్శించారు. నియంత పాలనను గద్దె దించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనను కోరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ఇండ్లు లేని నిరుపేదలకు గ్రామ గ్రామాన ఇందిర ఇండ్లు మంజూరు చేశారని, ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, సన్న బియ్యం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాష్ట్రంలో ఉన్న మహిళలకు పెద్ద పీట వేసిందన్నారు. వెనుకబడిన బీసీ వర్గాల అభివృద్ధి కోసం 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు ఆమోదించారని, ఎస్సీ ఎస్టీలు, నిమ్న జాతుల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు అతి తక్కువ సమయంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వంగా అండగా నిలిచిందన్నారు. కులమత బేధాలు లేకుండా అన్ని సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో చోటు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ పెద్దదిక్కుగా ఉంటున్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ సీపీఐ, కాంగ్రెస్ నాయకులు ఈరి భూమయ్య, నల్లగోని బాలకిషన్ గౌడ్, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, నెరేళ్ల రాజయ్య, నల్లగోని వేణు గౌడ్, ఆత్మకూరి హరిక్రిష్ణ, కళ్లెం శైలజ, గున్నాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ సెంటర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ధర్నా

**కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు**

**దుమ్ము ధూళితో వ్యాపారస్తులు, ప్రజల ఇబ్బందులు**



**చేర్యాల మేజర్ న్యూస్.....**

చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం స్థానిక వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు, బ్రిడ్జిపై ఆందోళన నిర్వహించారు. అరగంట పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేర్యాల ఏఎస్ఐ నవీన్ కుమార్ పోలీస్ సిబ్బందితో చేరుకొని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గత రెండు సంవత్సరాలుగా గాంధీ సెంటర్ వద్ద సాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో కనీసం నీరు కొట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో కంకర రాళ్లు దుమ్ము దూళితో వ్యాపారస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చరిత్ర కలిగిన గాంధీ సెంటర్ ను నిర్వీర్యం చేస్తూ బ్రిడ్జి పొడవును పెంచడంతో పోచమ్మ వీధి- కడవెరుగు రోడ్డు వెళ్లే దారులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాను సుందరీకరణ చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా సాగుతున్న పనుల పట్ల ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మద్దతు తెలిపారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మద్దూరు మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్ర ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తారు రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కి రెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మహిళా మండలి అధ్యక్షురాలు గుండె గోని లలిత మల్లేశం గౌడ్, మాజీ సర్పంచులు మండల సీనియర్ నాయకులు రామడుగు బాలరాజు, శివయ్య గౌడ్, జీడి కంటి సురేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సుందరగిరి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ముంతాజ్, మద్దూర్ టౌన్ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్య మహేష్, నాయకులు పుల్లూరి రాజు, బూరుగు రాజు, బొంగురం శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**- కేసీఆర్ నగర్ ను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కొరకే మంత్రుల పర్యటనలు**

**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో అభివృద్ధి శూన్యం అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇప్పుడు గడిచిన రెండు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని ఆరోపించారు. శు క్రవారం రాత్రి సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ వద్ద పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వంలో కొల్లూరు ప్రాంతానికి 5 ఎకరాలు శ్మశానవాటికకు, 1.5 ఎకరాలు పాఠశాలకు, 1.5 ఎకరాలు ఆసుపత్రికి, 10 గుంటలు అగ్ని మాపక కేంద్రానికి కేటాయించామని గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ నగర్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కారణంగా మాత్రమే మంత్రులు రేషన్ షాపులు, పాఠశాలలు, ఇతర అభివృద్ధి పనులు ప్రకటిస్తున్నారని తెలిపారు. ఎన్నో సార్లు ప్రతినిధుల ద్వారా విజ్ఞప్తులు చేసినా స్పందించలేదని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కాలంలోనే ఇక్కడ డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు అయ్యాయని, ఇప్పుడు ఉపఎన్నికల కారణంగా ఇద్దరు మంత్రులు వచ్చారని అన్నారు. కొల్లూరు వంటి ఖరీదైన ప్రాంతంలో ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించినది ఒక్క కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు. మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000 పెన్షన్లు ఇవ్వలేదని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ప్రసూతి సాయం వంటి పథకాలను నిలిపివేశారని విమర్శించారు. ఒక గది కూడా కట్టకుండానే లక్ష ఇళ్లను హైడ్రా పేరుతో కూలగొట్టారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాల వారికి సమానంగా డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించిందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు బ్యాలెట్ పేపర్‌లో 3వ సీరియల్ నంబర్‌లో కారు గుర్తుపై, మాగంటి సునీత ఫోటో పక్కన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే కొల్లూరు వంటి ప్రాంతాల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నేను అసెంబ్లీలో మీ సమస్యలపై మాట్లాడుతానని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## 20 ఏళ్ల కల నిజం రఘుపతి

# గుట్టకు సీఎం వరం....



రామాయంపేట మేజర్ న్యూస్

తెలంగాణ ప్రజల ప్రభుత్వం, మన ప్రజాహిత నాయకుడు ముఖ్యమంత్రి వారి ఆప్యాయ దృష్టితో రామాయంపేట మండలంలోని ధర్మారాం గ్రామానికి చెందిన రఘుపతిగుట్ట 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నిజమైంది. గ్రామ అభివృద్ధి దిశగా సీఎం ఆదేశాల మేరకు రూ. 2 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణానికి మంజూరు లభించింది. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందం నెలకొంది. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి రహదారి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, పరిశీలన చేస్తూ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ఇది మాకు దశాబ్దాల కల. మా గ్రామ అభివృద్ధి వైపు సీఎం దృష్టి నిలవడం పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు. ప్రజలతో పాటుగా స్థానిక యువత, మహిళా సంఘాలు, రైతు ప్రతినిధులు ఈ సర్వేలో పాల్గొని సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజల ఆశయాలు నిజం చేసే ప్రజా ప్రభుత్వం ఇదే" గ్రామస్థుల అభిప్రాయం. ల

# ఘనంగా సీఎంరేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పంజా మహేందర్, కొమ్మటబాబు, మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ,వై వెంకటేశం,సిద్ధ గౌడ్, అబ్బా రెడ్డి, అంజా గౌడ్, అంజిరెడ్డి,బొమ్మన మల్లేశం, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, బన్నీ గౌడ్, గరుగుల శ్రీనివాస్, కాకి రాజయ్య,రాజు, బిక్షపతి, శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ.

వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ జోషి ,ఆత్మకమిటి చైర్మన్ కచూర్ రావు ,తెలంగాణ కాంగ్రెస్ పార్టీఉపా ధ్యక్షులు పి సంగమేశ్వర్, మాట్లాడుతూ! సీఎం సహాయనిధి పేదల పాలిటి పెన్నిధి అన్నారు. పార్టీ వర్గ భేదం లేకుండా అందరికీ ఈ నిధులు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం . మండలంలో మొత్తము 38 మంది లబ్ధిదారులకు రూ,, 15 లక్షల 34 వేలు చెక్కులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి సంగమేశ్వర్ ,రమేష్ జోషి, కచూర్ రావు, డిగంబర్ రావు. వి వీరారెడ్డి ,హలీం సయ్యద్ అబిబ్, యాదయ్య, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం

# అమలులో నిర్లక్ష్యం విడనాడాలి

రామాయంపేట మేజర్ న్యూస్

కుటుంబ యాజమాని మరణిస్తే తక్షణ ఆర్థిక సహాయం కింద 20 వేల ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథమైన జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని(ఎఫ్ ఎన్ బియస్) అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని ,ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారంనాడు నిజాంపేట మండలం కేంద్రం లో డిబిఎఫ్ అధ్వర్యంలో పథకం పై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూకుటుంబ యాజమాని మగ,ఆడ ఎవరైన 18 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు లోపు వారు ప్రమాదవశాత్తు లేదా సహజంగా మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులని శంకర్ చెప్పారు. పేద ,మధ్యతరగతి కుటుంబ యజమాని మరణిస్తే అ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. 2017 సంవత్సరం నుండి మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ పథకం పై ప్రజలకు ప్రభుత్వం, సామాజిక సంస్థలు అవగహన కల్పించాలని శంకర్ కొరారు. ఈ పథకం కోసం దరఖాస్తు తోబపాటు మరణించిన కుటుంబ యజమాని మరణ ధృవీకరణ పత్రం తో పాటు అధార్,కులం, అదాయం,కుటుంబ వారసత్వ సర్టిఫికేట్, ఐకెపి అధికారుల నుండి నొ డ్యూ సర్టిఫికేట్ తీసుకొని మి సేవ లేదా తహసీల్దారు కార్యాలయం లో దరఖాస్తు చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, కొమ్మాట బాబు,యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ కొమ్మాట సుధాకర్, టంకరి నవీన్, భిక్కనూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు నరేష్ తల్లి మైసవ్వ ఇటీవల చనిపోయినందున ఆ కుటుంబానికి పరామర్శకుటుంబ సభ్యులను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ లు పరామర్శించారు. నరేష్ తల్లి మైసవ్వ మరణించిన విషయం తెలుసుకొని శనివారంనాడు రాంపూర్ కు వెళ్ళి మైసవ్వ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



# ఉచిత వైద్య శిబిరం.

రామాయంపేట మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రామాయంపేట మండలం శివాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసాయిపేట మల్లేశం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతం రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, బండారి మహేందర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులతో చికిత్సలు చేయించడం జరిగింది. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా తాము ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడానికి ముందుంటామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ సమయంలో రాష్ట్రాన్ని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేలా పరిపాలన సాధించడం జరుగుతుందన్నారు.

